
TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక

సంపుటి - 1 సంచిక - 339 శనివారం 18 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



5

తహశీల్దార్ మోసానికి ఇరకాటంలో పడిన ఓ రైతు కుటుంబం

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం..

**తొలిరోజే కీలక ఒప్పందం**

స్కిల్ వర్సిటీలో ఐటీఈ పాఠ్యాంశాల బోధనకు అంగీకారం

రేవంత్‌రెడ్డి సమక్షంలో సంతకాలు

హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు

శుక్రవారం నుంచే ప్రారంభమైన సిఎం విదేశీ పర్యటన

సింగపూర్ విదేశాంగ మంత్రి బాలకృష్ణతోముఖ్యమంత్రి భేటీ

మూసీపునరుజ్జీవం, గ్రీన్ ఎనర్జీ తదితరఅంశాలపై చర్చ

**జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** పెట్టుబడుల సేకరణే లక్ష్యంగా ప్రారంభమైన సిఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన శుక్రవారం నాడు శు భారంభమైంది. సిఎం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ సింగపూర్‌లోని ఐటీఈ విద్యాసంస్థతో కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర రాజధాని చేరువలో ఏర్పాటు చేయనున్న ఫోర్త్ సిటీలో ఈ వర్సిటీని స్థాపించనున్నారు. ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్సిటీలో బోధించే విషయమై ఈ రెండు విద్యాసంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. అదేవిధంగా తన బోధనా సిబ్బందికి ఐటీఈలో శిక్షణ ఇప్పించడానికి ఈ ఒప్పందం వెసులుబాటు కల్పిస్తున్నది. స్కిల్ వర్సిటీలో నాణ్యమైన విద్యాబోధనకు ఇది బీజం వేయనున్నది.మన తెలంగాణ/హైదరాబాద్ :ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనలో మొదటిరోజు విశేష స్పందన లభించింది. సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో సింగపూర్ ఐటీఈ 'ది ఇ నిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్'తో తెలంగాణ యంగ్ ఇం డియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది.

మిగతాది 2లో...



# సకాలంలో ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల వ్యయం

శాఖలవారీగా ప్రతినెలా ఖర్చువివరాలు వెల్లడించాలి

ఉన్న నిధులను పూర్తి స్థాయిలోవినియోగించాలి

ఉన్నతాధికారులతోసమీక్ష సమావేశంలో

డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క

# దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టి


భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025' ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ



2లో.

# 31 నుంచి పార్లమెంట్

**రెండు సెషన్లుగా సాగనున్న బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 13వరకు తొలివిడత 31న ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశం**



**న్యూఢిల్లీ, జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి భాగం ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరగనున్నది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తన ఎనిమిదవ బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రతిపాదించనున్నారు. సంప్రదాయానుసారం, పార్లమెంట్ బడ్జెట్ సెషన్ 31న లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో మొదలవుతుంది. ఆ తరువాత ఆర్థిక సర్వేను పార్లమెంట్‌కు ప్రభుత్వం సమర్పిస్తుంది. విరామానంతరం సెషన్ రెండవ భాగం మార్చి రెండవ వారంలో మొదలై ఏప్రిల్ మొదటి వారం వరకు జరుగుతుంది. తాత్కాలిక షెడ్యూల్ ప్రకారం అది మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు జరుగుతుంది. సెషన్ ప్రథమార్ధంలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయ సభల్లో చర్చ, ప్రధాని సమాధానం ఉంటాయి.

# ఆరు గ్యారెంటీలని.. అరగ్యారెంటీ అమలు

**షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్**

సర్పంచ్ ఎన్నికల్లో ఎక్కడిక్కడ నిలదీయండి

బాకీలు అడిగినట్లుగా కాంగ్రెస్ నేతలను అడగండి

తులం బంగారం సహ హామీలపై ప్రశ్నించండి

హామీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటా



**రంగారెడ్డి,జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు.


మిగతా 2లో.

# రాష్ట్రపతి చేతుల మీదగా పలువురికి ఖేల్‌రత్న పురస్కారాలు



**న్యూఢిల్లీ, జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము క్రీడాకారులకు అవార్డులను ప్రదానం చేశారు. 2024 ఏడాదికి గాను మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ర్న అవార్డులతో అర్జున, ద్రోణాచార్య తదితర అవార్డులను కూడా రాష్ట్రపతి అందజేశారు. పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో మహిళల షూటింగ్ విభాగంలో రెండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన యువ సంచలనం మను బాకర్‌తో సహా మొత్తం నలుగురికి ఖేల్ర్న అవార్డులను అందజేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన డి. గుకేశ్, హాకీ స్టార్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్‌లు 2024 సంవత్సరానికి గాను ఖేల్ర్న అవార్డులను అందుకున్నారు.తెలుగు రాష్ట్రాలకు చెందిన జివాంజీ దీప్తి (పారా అథ్లెటిక్స్), జ్యోతి యర్రాజీ (అథ్లెటిక్స్)లకు అర్జున అవార్డులు లభించాయి. వీరితో పాటు మరో 32 మంది అర్జున అవార్డులను అందుకున్నారు. అంతేగాక ఐదుగురు ద్రోణాచార్య పురస్కారాలను స్వీకరించారు. లైఫ్ టైం కేటగిరీలో మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండ్ కొలాకో (ఫుట్‌బాల్) ద్రోణాచార్య పురస్కారాలను అందుకున్నారు. అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతూ (బాక్సింగ్), స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ (షూటింగ్) తదితరులకు అర్జున అవార్డులను ప్రదానం చేశారు. సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ)లకు ద్రోణాచార్య అవార్డులు లభించాయి.

## తెలుగు తేజం దీప్తికి అర్జున




తెలంగాణ (వరంగల్)కు చెందిన స్టార్ పారా అథ్లెట్ జివాంజీ దీప్తి ప్రతిష్ఠాత్మకమైన అర్జున అవార్డును అందుకుంది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా దీప్తి ఈ పురస్కారాన్ని స్వీకరించింది. పారా అథ్లెటిక్స్‌లో దీప్తి అసాధారణ ఆటతో అలరిస్తున్న విషయం తెలిసిందే. పారిస్ పారాలింపిక్స్‌తో సహా ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఆసియా అథ్లెటిక్స్ పోటీల్లో దీప్తి పతకాలు సాధించింది. ఆమె ప్రతిభకు గుర్తింపుగా అర్జున అవార్డును ప్రకటించారు. మరోవైపు విశాఖపట్నంకు చెందిన జ్యోతి యర్రాజీ కూడా అర్జున అవార్డును అందుకుంది.

# కృష్ణాజలాల్లో రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టుపెట్టిన పాపం బిఆర్ఎస్‌దే

**811టిఎంసిలలో299 టిఎంసిలకు అంగీకరించింది నాటి పాలకులే పదేళ్లు పట్టించుకోని బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రశ్నించడం విడ్డూరం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే బ్రిజేష్ ట్రైబ్యూనల్‌లో బలమైన వాదనలు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫైర్**

హైదరాబాద్ జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):: ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీ నీటి లో తెలంగాణకు 299 టీఎంసీ, ఏపీకి 512 టీఎంసీలు వాడుకునేలా ఒప్పందం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను నాడు టిఆర్ఎస్(బిఆర్ఎస్) పార్టీ తాకట్టు పెట్టిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నదీ జలాల వాటాలు దక్కించుకోవడంలో తొలి పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన కొన్ని నెలలకే 2015 జూన్‌లో ఆనాటి



# స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం..

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ ఒ ప్పందంలో భాగంగా ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్శిటీ ఉపయోగించుకోనుంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ విసి, ఐటీ ఈ డిప్యూటీ డైరెక్టర్‌ల మధ్య ఈ అగ్రిమెంట్ చేసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎ డ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధ ర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెం ట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్క డ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి సిఎం మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్‌లోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

హైదరాబాద్‌ను సందర్శించనున్న ఐటీఈ బృందం

వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరు ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. నైపుణ్యా ల అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కో సం పరస్పర సహకారం అందించాలని మంత్రి కోరారు. దీనిపై సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చే సేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ విసి సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరఫున అకాడమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది.

సింగపూర్ విదేశాంగ మంత్రితో సిఎం భేటీ

కాగా, శుక్రవారం ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వివిఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సిఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఆయనతో విస్తృత చర్చలు జరిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, నదుల పునరుజ్జీవనం, నీటి వనరుల నిర్వహణ, హరిత ఇంధనం, పర్యాటకం, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఐటీ పార్కుల అభివృద్ధి అంశాలపై వివిఎన్ బాలకృష్ణతో వారు చర్చలు జరిపారు. విస్తృత సహకారంతో పాటు పలు అంశాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై ముఖ్యమంత్రి ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారించారు.

సింగపూర్‌లో 28 వేల మంది విద్యార్థులకు శిక్షణ

సింగపూర్‌లో ఐటీఈ, పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో అక్కడ ఉద్యోగ శిక్షణను అక్కడి ప్రభుత్వం అందిస్తోంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో సింగపూర్ ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్‌లో, క్యాంపస్ శిక్షణలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఈ ఐటీఈలకు ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందం కుదుర్చుకుంది. తాజా ఎంఓయూ వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది.

విమానాశ్రయంలో ప్రవాసుల సందడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రెండు దేశాల పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ప్రతినిధి బృందానికి సింగపూర్‌లో ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో సింగపూర్ విమానాశ్రయంలో తెలంగాణ ప్రవాసుల సందడి నెలకొంది. వారందరూ ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం పలికారు. పర్యటన విజయవంతం కావాలని సిఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు చర్యలు

**న్యూఢిల్లీ, జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):**
దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టిసారిస్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని చూస్తున్న ప్రతీ పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. పెరుగుతున్న మధ్యతరగతి, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలు భారతదేశంలో ఆటో రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధాని మోదీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటుచేశామన్నారు.మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల(ఇ÷ఎ)అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయని అన్నారు. 5 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. దీంతో 16 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటుచేశామన్నారు. దిల్లీలోనే 1200 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారతదేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోయేవారని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి దాదాపు 2.5 కోట్ల కార్లు విక్రయమవుతున్నాయని తెలిపారు. దేశ రాజధానిలోని భారత మండపంలో నేడు ప్రారంభమైన 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో.. 22వ తేదీ వరకు జరగనుంది. యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్/మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ఆరు గ్యారెంటీలని.. అరగ్యారెంటీ అమలు

**(మొదటి పేజీ తరువాయి)**
100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంటకు ఎగ్గొట్టిన రైతు బంధును కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటేయమని అడిగితే.. ముందు బాకీ తీర్చాకే ఓటు వేస్తామని గట్టిగా చెప్పాలని రైతులకు చెప్పారు. రైతులకు ఎకరానికి రూ.17500 బాకీ ఉంటే.. మహిళలకు సంవత్సరానికి రూ.30 వేల మేర రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేడు అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం. పేదల తరపున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్



పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా..? 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా.? సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు.. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు.

ఈ ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్లైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్దాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా.. పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది..? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా..? ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా..? ఏం అభివృద్ధి అయింది.. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవేళ్లలోనే కాదు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హంసించినందుకు.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి.. మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన

అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో.. అందరికీ రైతుభరోసా జమ చేయ్.. లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డలు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే.. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం.. ఎన్ని కేసులు పెట్టినా.. జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, భారాస నేతలు శ్రీనివాస్‌గౌడ్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల వ్యయం

**శాఖలవారీగా ప్రతినెలా ఖర్చువివరాలు వెల్లడించాలి**
**ఉన్న నిధులను పూర్తి స్థాయిలోవినియోగించాలి**
**ఉన్నతాధికారులతోసమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ **జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** ప్రతి శాఖలో ఎ స్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు స కాలంలో ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెల రోజులకు ఒకసారి వెల్లడించాలని అధికారులను ఆదేశించారు. ఉన్న నిధులను సంపూర్ణ స్థాయిలో వి నియోగించాలని కో రారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం చేస్తున్న వ్యయం వల్ల ఆయా వర్గాల వారి ఆదాయం బాగా పెరిగే లా, ఆస్తులు మరిం త సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాల ని ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో ఈనెల 23న నిర్వహించబోయే సమావేశానికి రావాల ని అధికారులను కోరారు. సబ్ ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకు నిధు లు ఖర్చు చేయని శాఖల అధికారులు రాబోయే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎటువం టి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని ఆయా శాఖ అధికారులను ప్రశ్నించారు.బడ్జెట్ యేతర నిధులు ఖర్చు చేసే సమయంలోనూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషా లో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అందుకు సంబంధించిన సంపూర్ణ సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. అమలుకు సంబంధించి గత ఎనిమిది సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్ నివేదికను సమావేశాలు సంబంధిత అధికారులు ప్రదర్శించారు. సెస్ అధికారులు పరిశీలించిన అంశాలు, వారు పరిశీలించిన అంశాలపై అధికారులు సాధించిన ఫలితాలను డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఇకనుంచి సెస్ అధికారులు తమ నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి వారితో తరచూ సమావేశం కావాలని సెస్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్లు వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రయత్నం ద్వారా అడవులను సంరక్షించడంతోపాటు ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు.మూసి పునర్జీవనం కార్యక్రమంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి వారికి వడ్డీ లేని రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు ఆయా వర్గాలకు అందించాలని సూచించారు. ఇందిర జల ప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో ఎస్సీ, ఎస్టీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఎస్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజలాల్లో రాష్ట్ర ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టుపెట్టిన పాపం బిఆర్ఎస్‌దే

**(మొదటి పేజీ తరువాయి)**టీఆర్ఎస్ ప్ర భుత్వం ఏపీ ప్రభుత్వంతో వాటాల వినియోగానికి సంబంధించి చీకటి ఒప్పందం చేసుకుందని, దాంతో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. కృష్ణా జలాలను పదేండ్లుగా పట్టించుకోని బీఆర్ఎస్‌నేతలు ఇప్పుడు నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవచేశారు. కృష్ణా నదీజలాల వివాదానికి సంబంధించి తెలంగాణలో ఉన్న పరివాహక ప్రాంతం, ఆయకట్టు ఆధారంగా వాటాలు పెరగాలని తొలినుంచి పోరాడుతున్నది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ఆడిన నాటకాలను అసెంబ్లీలో నిలదీసి తాము శ్వేత పత్రం విడుదల చేసినట్లు తెలిపారు. మొత్తం 811 టీఎంసీల్లో ఏపీకి 70 శాతం, తెలంగాణకు 30 శాతంగా బీఆర్ఎస్ ఒప్పుకొని అన్యాయం చేస్తే%ొ% కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా రావాలని, ఏపీకి 30 శాతం కేటాయించాలనే వాదనను లేవనెత్తింది కాంగ్రెస్ ప్రభుత్వం అని వివరించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బ్రిజేష్ ట్రైబ్యూనల్ ద్వారా తొందరగా నీటి కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచామన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలించిందని, పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని అదనంగా మరో 44 వేల క్యూసెక్కులకు పెంచిందని, కృష్ణా బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతి తీసుకోకుండానే ఏపీ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు మూడు టీఎంసీలు ఎత్తిపోసేలా రాయలసీమ ఎత్తిపోతల, 80 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో పోతిరెడ్డిపాడు విస్తరణ పనులకు రూ.6,829.15 కోట్లతో పరిపాలనా అనుమతులు జారీ చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ప్రేక్షకపాత్ర వహించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు అపెక్స్ మీటింగ్ లకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ డుమ్మా కొట్టింది నిజం కాదా..? గోదావరి జలాలను రాయలసీమ వరకు తీసుకెళ్లి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని బహిరంగంగా కేసీఆర్ అనలేదా ? అని నిలదీశారు.1978 గోదావరి అవార్డు ప్రకారం%ొ% పోలవరం ప్రాజెక్టుకు అధికారిక అనుమతులు వచ్చిన వెంటనే నాగార్జునసాగర్ ఎగువన ఉన్న పై రాష్ట్రాలకు నీటి హక్కులు సంక్రమిస్తాయని చెబుతోంది. ఎగువ రాష్ట్రం తెలంగాణే అయినందున అక్కడ రావాల్సిన 45 టీఎంసీల నీటి వాటా తెలంగాణకే దక్కాలి కానీ ఎందుకు జరగలేదన్నారు.ఎపట్టిసీమ ప్రాజెక్టు ద్వారా ఏపీకి తరలిస్తున్న 80 టీఎంసీల్లో తెలంగాణకు 45టీఎంసీల వాటా దక్కాలి కదా.. అప్పుడే మీరు పట్టుపడితే, నిజంగానే పోరాడితే తెలంగాణ నీటి వాటా 90 టీఎంసీల వరకు పెరిగేది కదా..? ఆ నీటి వాటాలు ఎందుకు తెచ్చుకోలేదు..? అది ఎవరి వైఫల్యం..? అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు.

జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
శనివారం 18 జనవరి 2025

## ఈనెల 20న వరంగల్ కు మందకృష్ణ మాదిగ రాక



**వర్ధన్నపేట/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 20వ, తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వరంగల్ జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశమైనారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే1000 గొంతులు, లక్ష డప్పులు మాదిగ డప్పుల మహాప్రదర్శన కార్యక్రమంలో భాగంగా వరంగల్ కు మందకృష్ణ మాదిగ వస్తున్నారని చెప్పారు. అందువల్ల మండలంలోని అన్ని పార్టీలు ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు, వర్గీకరణ సమర్థించే ప్రతీ ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని మాదిగ, మాదిగ ఉప కులాలు ప్రతి ఇంటి నుండి ఒక్కరు అనే నినాదంతో బయలుదేరాలని అన్నారు. మాదిగలంతా సంకకు డప్పులు వేసుకొని ఓరుగల్లు మాదిగల డప్పుల మహాప్రదర్శన విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి బిర్రు బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి సినపెల్లి రాజు మాదిగ, యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా సంగెపు గోపి





**కల్లూరు/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఖమ్మం జిల్లా డాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో డాన్సర్స్ అసోసియేషన్ యూనియన్ మీటింగ్ నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన్న కార్యక్రమం లో కల్లూరు మండల డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సంగెపు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల ఆర్కే, ట్రెజరరీగా మాతిపోగు రమేష్, ప్రచార కార్యదర్శిగా మేడి నాగబాబు, కార్యవర్గ సభ్యులుగా ఖమ్మంపాటి చందు, సాయి, అభయ్ రాజేష్. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన అసోసియేషన్ జిల్లా బాధ్యులకు ,రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో డాన్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి విజేత, డాన్సర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు శ్యాం మాస్టర్, రాయల నాగరాజు మాస్టర్, దాసరి చంటి మాస్టర్, భవాని శంకర్ మాస్టర్,వినయ్ మాస్టర్, బస్ మాస్టర్, గణేష్ మాస్టర్, ఈసీ ఆర్గనైజేర్ ఫైళ్ల సాయి శ్రీనివాస్ తరితరులు పాల్గొన్నారు.

## చెరువులో స్నానానికి వెళ్ళి
## పశువుల కాపరి మృతి



**బోథ్/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కాంటేగాం గ్రామ శివారులోని చెరువులో స్నానం కోసం దిగి ఈత రాక బర్దావల్ రామేశ్వర్(19) అనే పశువుల కాపరి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని చంద్రపూర్ సమీపంలోని డోంగర్గావ్ గ్రామానికి చెందిన బర్దావల్ బారుకు భార్య బర్దావల్ నరు, ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుటుంబీకులతో కలిసి ఆయన పశువుల కాపరిగా జీవనం సాగిస్తున్నారు. భారు చిన్న కుమారుడు బర్దావల్ రామేశ్వర్ శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో సాబ్లే అమర్ సింగ్, పండరి అంకుశ్ లతో కలిసి కంటేగాం చెరువుకి స్నానం చేయడానికి వెళ్లారు. కాగా రామేశ్వర్ చెరువులోని లోతైన ప్రాంతంలోకి వెళ్లడంతో ఈతరాక నీటిలో మునిగిపోయాడు. అమర్ సింగ్, అంకుశ్ లకు సైతం ఈత రాకపోవడంతో వారు అతన్ని కాపాడలేకపోయారు. బోథ్ నుంచి గజ ఈత గాళ్ళను తీసుకువచ్చి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**నల్లగొండ/జనవరి17 (జర్నలిస్టు వార్త):** మిర్యాలగూడ తక్కెలపాడు గ్రామపంచాయతీ పరిధిలోగల మైనవారి గూడెం కు యాభై సంవత్సరాల క్రితం ఆంధ్రా నుంచి వలస వచ్చిన గట్టే బోయిన శ్రీనివాస్ కుటుంబం మైన వారి గూడెంలో స్థిరపడి అందరితో కలిసిమెలిసి ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు. అకస్మాత్తుగా కాలం వారిపై శాపంగా మారి కుటుంబ పెద్దని కోల్పోయి,తన ఇద్దరి కుమారులు క్యాన్సర్ బారినపడి మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మైనవారిగూడెం గ్రామ పెద్దలు,ప్రజలు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యవసాయదారులు అందరూ కలిసి తమ వంతు సహాయం చేయాలని మైనవారికి గూడెం పెద్దలు నిర్ణయించారు.గట్టె బోయిన శ్రీనివాస్ తల్లి లక్ష్మీదేవమ్మ అత్యంత పేదరికం అనుభవిస్తూ కేవలం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పై జీవనం సాగిస్తుండడంతో మన మైన వారి గూడెం ప్రజలు అందరూ కలిసి 35700 రూపాయలు మల్లేపల్లి లక్ష్మణ్ అడ్వకేట్ ఆధ్వర్యంలో సేకరించారు. అందులో కొంత భాగం 15.700 రూపాయలు లక్ష్మీదేవమ్మకు మిగతా 20 వేల రూపాయలు శ్రీనివాస్ కుటుంబానికి శుక్రవారం అందజేశారు.ఇట్టి ఆర్థిక సహాయం చేసిన వారందరికీ ఆ భగవంతుడు ఆయు రారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నామనీ గ్రామ సభ్యులు కోరుతూ, మున్ముందు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకి సహాయపడాలని గ్రామ ప్రజలను,మైనవారిగూడెం మిత్ర బృందం కోరారు.ఈ కార్యక్రమంలో మైనం జానకి రాములు,మల్లేపల్లి భాస్కర్, మేడిశెట్టి శ్రీనివాస్,మున్నా, సైదులు,మట్టపల్లి సైదులు మరియు మల్లేపల్లి శోభన్ బాబు,మార్త సతీష్ మల్లేపల్లి లక్ష్మణ్ (అడ్వకేట్)తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.యస్ కార్యకర్త చిత్ర పటానికీ నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలో పెద్దకోరుకండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తోటపల్లి కిషోర్ ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య . పుష్పాంజలి ఘటించి అశ్రునివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ ,మాజీ ఎంపీటీసీ కంచెపోగు చిట్టిబాబు,స్థానిక బీఆర్ఎస్ నేతలు ఇరుకు పుల్లయ్య,మచ్చా హన్మంతరావు,కృష్ణయ్య, అచ్చయ్య తో పాటు గా పార్టీ కార్యకర్తలు,యువకులు పాల్గోన్నారు.

## ఐనవోలు మల్లన్న దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు



**ఐనవోలు/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మల్లన్న దేవాలయంలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం 16.10.2024 నుండి 16.01.2025 వరకు 91 రోజులకు గాను 31,59,335 రూపాయల ఆదాయం, వివిధ అర్జీత సేవ టిక్కెట్ల ద్వారా 53,74,034 రూపాయల ఆదాయం, మొత్తం 85,33,369 రూపాయల ఆదాయం సమకూరిందని తెలిపారు. హుండీలో వచ్చిన మిశ్రమ వెండి, బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పి. రమేష్, రాజుకుమార్, ఐనవోలు మండల ఆర్.ఐ ఆర్. సంధ్య, అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి, మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా



**రాయపర్తి/ జనవరి17 (జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈరెడ్డి నర్సింహ రెడ్డి, చిర్ర మల్లయ్య, ముద్ర బోయిన వెంకటేశ్వర్లు, ఉల్లెంగుల నర్సయ్య,గుగులోత్ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి

**బోథ్/ జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** బోథ్ లో నిర్వహించిన సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశంలో తను జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. తన వ్యాఖ్యలను ఎవరికైనా బాధ కలిగిస్తే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నామని, క్షమాపణ చెబుతున్నామని పేర్కొన్నారు. జర్నలిస్టులు అంటే తమకు ఎంతో గౌరవం ఉందన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్ర ను విజయవంతం చెయ్యాలి

### తెలంగాణ -ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు



**ఖమ్మంబ్యూరో /జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో అనంతరం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని, గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . సోనియా గాంధీ మీద మాకు అపారమైన ప్రేమ అభిమానం ఉందన్నారు. ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , పగడాల నరేందర్ , రాష్ట్ర కార్యదర్శి రాచమల్ల ఉమా యాదవ్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ రెడ్డబోయిన వరలక్ష్మి , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , బాలిని భాస్కర్ రెడ్డి , కామని అనంతలక్ష్మి , స్వరూప రెడ్డి , ధనలక్ష్మి , జయ , పద్మ తదితరులు పాల్గొన్నారు .

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచార వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ శుక్రవారం మంత్రి కొండా సురేఖ సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చలో మహబూబాబాద్ సభను విజయవంతం చేయాలి



**రాయపర్తి/జనవరి17(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారులు సభను విజయవంతం చేయాలని మండల ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాందాటి సుదర్శన్ రెడ్డి కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలో మహబూబాబాద్ సభకు ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సభకు హాజరయ్యే ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు హపావత్ పంతులు నాయక్ ,ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్, సహాయ కార్యదర్శి తేజావత్ సంతోష్ నాయక్, మండల కమిటీ సభ్యులు వలబోజు హరిప్రసాద్,మునవత్ సేవిలాల్, మునావత్ లక్ష్మణ్, పోగులకొండ రాజమల్లు, దురిశెట్టి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడ అవార్డుల ప్రధానోత్సవం
### - రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు పొందిన క్రీడారత్నం దీప్తి జీవంజి



**హైదరాబాద్/జనవరి17,(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రపతి భవన్‌లో జాతీయ క్రీడా అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా తెలంగాణ క్రీడారత్నం, వరంగల్ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజికి శుక్రవారం అర్జున అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి చేతుల మీదుగా అర్జున అవార్డు పొందిన క్రీడాకారిణి దీప్తి జీవంజికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేయాలి

## - జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్








**హనుమకొండ/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో షెడ్యూల్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పరిధిలోని మండలాలు, షెడ్యూల్ కులాల జనాభా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, దళిత బంధు, ఎస్సీ స్టడీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ హాస్టల్స్, బెస్ట్ ఆవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, వైద్య ఆరోగ్య, ఉపాధి హామీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు అందించే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తదితర అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆయా పథకాల అమలు తీరుతెన్నుల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### షెడ్యూల్ కులాలకు రుణాలు అందించి ప్రోత్సహించాలి

ఈ సమావేశంలో భాగంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీ రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. సబ్సిడీ రుణాలు సకాలంలో అందకపోవడం వలన షెడ్యూల్ కులాల లబ్ధిదారుల సిబిల్ స్కోర్ తగ్గిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు సబ్సిడీ రుణాలు సకాలంలో అందే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని ఎంతమంది రైతులు జిల్లాలో సద్వినియోగం చేసుకుంటున్నారనే వివరాల జాబితాను తమకు సమర్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలన్నారు. ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనలో షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. షెడ్యూల్డ్ కులాలలో ఔత్సహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. పేద దళితులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. నాణ్యమైన విద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాలకు చెందినవారికి ప్రభుత్వ సహాయం అందుతున్న విషయాన్ని పబ్లిసిటీ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు.

### షెడ్యూల్ కులాల ఫిర్యాదులు ఎస్సీ కమిషన్ స్వీకరిస్తుంది.

జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు భూ, ఎస్సీ ఎస్టీ కేసుల, తదితర ఫిర్యాదులను జాతీయ ఎస్సీ కమిషన్ స్వీకరిస్తుందన్నారు. న్యాయపరమైన విశేష అధికారాలు జాతీయ ఎస్సీ కమిషన్ కు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా సేవలందించే జాతీయ ఎస్సీ కమిషన్ లో తెలంగాణ నుంచి వడ్డేపల్లి రామచందర్ నియమితులు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.

### అభివృద్ధి పథకాలు షెడ్యూల్ కులాల వారికి అందించే విధంగా కృషి చేస్తాం : కలెక్టర్ ప్రావీణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను అర్హులైన షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తామని హనుమకొండ కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. ఈ సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల రీసెర్చ్ అధికారి వరప్రసాద్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఏసీపీలు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య





**హనుమకొండ బ్యూరో/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ వడ్డేపల్లి పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలో ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులు ఇండ్ల వద్ద సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన వారి అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సర్వే అధికారులు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం నిర్వహిస్తున్న సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ గౌడ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజేందర్, ఇతరాత్ర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్జీవో శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**తల్లాడ/జనవరి 17(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎస్ న్యూస్ అధినేత శ్రీనివాసరావు ఎన్జీవో కొంతకాలం నుంచి అస్వస్థత గురై హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని పరమర్శించడానికి వచ్చి నారపోగు వెంకటేశ్వర్లు తన దాతృత్వాన్ని చాట్టుకొన్నారు. శుక్రవారం తమ వంతుగా 10,000రూపాయలు సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకున్నారు. రాష్ట్ర సర్పంచుల పూర్వం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్ న్యూస్ శ్రీనివాస్ తెలుగు రాష్ట్రాల్లో ప్రజా గళాన్ని ప్రజలకు చేరవేస్తూ ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడారు, శ్రీనివాసరావుకు అన్నివేళలా తను తోడుగా ఉంటానని కుటుంబానికి భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆంధ్రప్రభ స్టాపర్ నాగరాజు, మండల రిపోర్టర్లు, నారపోగు ప్రసాద్ జర్నలిస్ట్ వార్త, ప్రేమ్ కుమార్, మనమే సాక్ష్యం అద్దంకి సురేష్, మన ప్రగతి గొడ్ల నరసింహారావు ప్రజా దర్బార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



**రాయపర్తి/ జనవరి 17 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అబ్జర్వర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. అనంతరం మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ముంపు ప్రాంత భూ నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఎంపీడీవో జి కిషన్ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ కూచన ప్రకాష్, ఆర్ ఐ చంద్రమోహన్, ఏపీవో కుమార్, సర్వేయర్

# ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

## - జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ - పేదల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి







**వరంగల్ బ్యూరో/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసు శాఖ సత్వరమే స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రీసర్చ్ అధికారి డి. వరప్రసాద్, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ఓ విజయలక్ష్మి లతో జాతీయ కమిషన్ సభ్యులు రామచందర్ జిల్లాలో ఎస్సీల సంక్షేమంపై తీసుకుంటున్న చర్యలు, పలు అంశాలపై అన్ని శాఖల అధికారులతో శాఖల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ, అభివృద్ధి, రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సదుపాయాలను గురించి జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా అమలు చేసిన ప్రగతి నివేదికలను వివరించారు. రెవెన్యూ శాఖ, విద్యా శాఖ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ పరిశ్రమలు, ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, సిరికల్చర్, జిడబ్ల్యూఎంసి, ఎస్.సి కార్పొరేషన్, దళిత బంధు, తదితర శాఖలు ఎస్సిలకు సంక్షేమం అమలు, పోలీసు శాఖ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా కీలకమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల ఆకస్మిక సందర్శనా, సక్రమంగా అమలయ్యేలా చేస్తున్న నిరంతర పర్యవేక్షణ, హాస్టల్ లలో చలికాలంలో ఏర్పాటు చేసిన వేడినీటి గిజర్, ఫిర్యాదుల పెట్టెల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాను అభినందించారు. ప్రతి శాఖల వారీగా పథకాల అమలు కట్టుదిట్టంగా నిర్వహించాలని, అర్హులను మాత్రమే ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరేలా చూడాలని, ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకర్లు చేయూత అందించేందుకు రుణాలందించాలని పేర్కొన్నారు. వారికి ఇబ్బందులు కలిగించొద్దని, పేదలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లేనని ఆ సంకల్పంతో అధికారులు పనిచేయాలని సూచించారు. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం జరగడంతో పాటు వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఎస్సీల ఆర్థిక అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ భూ పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. అసైన్డ్ భూములకు చట్టపద్ధత కల్పించి పాస్ బుక్కులు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీస్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖాడే,అదనపు కలెక్టర్ సంధ్యారాణి సాదరంగా స్వాగతించారు. అనంతరం ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ఎస్సీ వర్గాల ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సమావేశంలో అన్నీ శాఖల జిల్లా అధికారులు, ఏసీపీలు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

## - వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ బ్యూరో/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** స్వతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం, జమలాపురం కేశవరావు ఆడిటోరియం భవనాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేతో కలిసి పరిశీలించారు. స్వతంత్ర్య సమర యోధులను గౌరవించుకోవడం ప్రతీ ఒక్కరి కర్తవ్యమని చెప్పారు. వారి త్యాగాలను చిరస్థాయిగా గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధుల సేవలను గుర్తు చేస్తూ, వారికి ప్రత్యేకంగా కార్యాలయం కేటాయించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. గణతంత్ర దినోత్సవం నాటికి ఈ భవనాన్ని పూర్తి చేసి, స్వతంత్ర్య సమరయోధుల సేవలకు గౌరవించుకునే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం వరంగల్ జిల్లాలో స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకునే ఒక చారిత్రక కార్యమని పేర్కొన్నారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్, ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలను పరిశీలించారు.





ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఇవి. శ్రీనివాస్ రావు, అధికారులు సిఎంఓహెచ్ రాజిరెడ్డి, మున్సిపల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు ప్రజ్వల్ సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ రమేష్ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ మోసానికి ఇరకాటంలో పడిన ఓ రైతు కుటుంబం

**- 5 నెలలుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు**
**- ఇంత కాలమైనా సమస్యకు పరిష్కారం లేకపోయింది?**


జర్నలిస్ట్ వార్త TELTEL/2023/87607
06 Sep 2024 - Page 3

## కొత్త పాసు పుస్తకాల సృష్టికర్తలెవరు..?

- వారసత్వ భూమిని మార్చేశారు..
- తన భూమిపై అప్పటికే బ్యాంకులో అప్పు ఉంది
- పాస్ పుస్తకాలు బ్యాంకులో తాకట్టు పెట్టారు
- అక్రమార్కులపై విచారణ చేపట్టాలి
- తమ భూమిని పరిరక్షించాలని రైతు మల్లయ్య విజ్ఞప్తి

పర్వతగిరి, సెప్టెంబర్ 5,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య అనే రైతు తన భూమి ఇతరుల పేరుపై మార్పిడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం విలేకర్ల సమక్షంలో ఆయన మాట్లాడుతూ తాను బ్రతికి ఉండగానే చనిపోయినట్లుగా, ఆయన అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఇతరులు తమ భూమిపై పట్టా పొందాలని వరంగల్ జిల్లా కలెక్టర్, స్థానిక తహశీల్దార్, ఎస్పైలకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలుపుతున్నారు. సర్వే నంబర్ 185/7/1 లో 1 ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమి ఉందని మల్లయ్య చెబుతున్నారు. గతంలో వారు బ్యాంక్ లో తీసుకున్న క్రాఫ్ లోన్ ఇప్పటికీ రుణమాఫీ కాలేదన్నారు. ఇటీవల ప్రధాని మోడీ ప్రకటించిన రైతులకు ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం డబ్బులు అందరికీ వచ్చాయి. తనకు ఎందుకు రాలేదని మల్లయ్య బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులను సంప్రదించారు. తనపేరుపై భూమి లేదు, తనకున్న భూమిని ఎవరికో అమ్ముకుని తెలియనట్లుగా మాట్లాడుతున్నారు. బ్యాంకులో తీసుకున్న క్రాఫ్ లోన్ డబ్బులు కట్టాల్సిందేనని బ్యాంకు అధికారులు బ్యాంక్ అధికారు మాట్లాడారు. వేరే వారికి పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయని వ్యవసాయ అధికారులు తెలపడంతో కంగుతిన్న రైతు మల్లయ్య రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అర్టీఐ చట్టం ద్వారా సమాచారం తెలుసుకున్న మల్లయ్య విలేకర్ల సమక్షంలో తమగోడు వెళ్ళబోసుకున్నారు. బాధిత రైతు తనకు వారసత్వంగా వస్తున్న వ్యవసాయ భూమిని తనకు తెలియకుండానే మార్పిడి చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తన భూమిని తనకు వర్తించేలా చేయాలని రోధిస్తున్నారు.


జర్నలిస్ట్ వార్త TELTEL/2023/87607
22 Sep 2024 - Page 3

## బాధిత రైతులకు ఎమ్మార్వో వెంకటస్వామి సహకారం

- బాధిత రైతుకు 25 గుంటలు రిజిస్ట్రేషన్
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత రైతులు
- త్వరలో మరో ఎకరం రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ

**పర్వతగిరి, సెప్టెంబర్ 21,(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి వడ్లకొండ గ్రామంలో ఇటీవల జరిగిన భూ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం ప్రతీ ఒక్కరికీ తెలిసిందే. ఇందులో భాగంగా బాధితులైన ఎర్రం మల్లయ్యకు ఎకరం 25 గుంటల సమస్య తలెత్తింది. ఈ క్రమంలో శనివారం పర్వతగిరి ఎమ్మార్వో వెంకటస్వామి బాధిత రైతుకు 25 గుంటలు రిజిస్ట్రేషన్ చేశారు. బాధితులు ఎర్రం మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద రైతంగానికి అండగా నిలిచి, 25 గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేయడంతో ఎమ్మార్వో వెంకటస్వామికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యాత్మకమైన మిగతా ఎకరం భూమిని మల్లయ్యపై రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చినట్లు బాధిత రైతు మల్లయ్య తెలిపారు.

**పర్వతగిరి ఎమ్మార్వో వెంకటస్వామి మాట్లాడుతూ**

బాధితుడు మల్లయ్య భూమి అక్రమంగా ఇతరుల పేరుపై బదిలీ అయింది. ఇట్టి విషయము బాధితులు వారితో పాటు వరంగల్ జిల్లా కలెక్టర్ ని ఆశ్రయించి అనేక రకాలుగా ఇబ్బంది పడ్డారు. వ్యవసాయం తప్ప మరొక విషయంపై అవగాహన లేకుండా అన్నం పెట్టే రైతుకు అన్యాయం జరగడం సభకు కాదని వారు స్పందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 25 గుంటల స్థలం మాత్రం ఆయన పట్టాలో ఆడ్ చేయడం జరిగింది. ఆయన చేసిన ఫిర్యాదు మేరకు మరో ఎకరా భూమిని త్వరలోనే ఆయన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఎమ్మార్వో హామీ ఇచ్చారు.

**పర్వతగిరి/జనవరి17,(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్ర మల్లయ్య అనే రైతు బ్రతికి ఉండగానే మృతి చెందినట్లు చిత్రీకరించిన కొందరు వ్యక్తులకు ఎమ్మార్వో అజ్మీర్ కోమి సహకరించి మల్లయ్య కు ఉన్న 1 ఎకరం 25 గుంటల స్థలాన్ని చాలా ఈజీగా మరొకరి పేరుపై మార్చేశారు. దాదాపు 5 నెలల సమయం నుంచి ఇప్పటివరకు మల్లయ్య కుటుంబ సభ్యులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు ఆ సమస్య సమస్యగానే మిగిలిపోయింది. ఒక్క 25 గుంటల స్థలం మాత్రం వరంగల్ జిల్లా డాక్టర్ సత్య శారదా ఎంట్రీ కావడంతో ప్రస్తుత పర్వతగిరిఎమ్మార్వో వెంకటస్వామి కలెక్టర్ ఆదేశానుసారం సెప్టెంబర్ మాసంలో 25 గుంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి బాధిత రైతు మల్లయ్యకు అప్పగించారు. మరో ఎకరం స్థలం ఇప్పటివరకు మల్లన్న ఖాతాలోకి చేరనే లేదు. ఇప్పటివరకు ఇంకా కటుంబం సమస్యను పరిష్కరించమంటూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. ఇంతకు మునుపు పర్వతగిరి మండలంలో ఎమ్మార్వో బాధ్యతలు నిర్వర్తించిన అజ్మీర కొమీ అనే అధికారి చేసిన మోసానికి ఐదు నెలలుగా ఓ కుటుంబం రోడ్డున పడితే, సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాకపోగా, వ్యవసాయం తప్ప మోసాలు తెలియని ఓ నిరుపేద రైతు భూమిని ఇతరుల పేరుపైకి మార్పిడి చేసి, మోసం తలపెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు పర్వతగిరి పోలీసులను ఆగస్టు నెల 29వ తేదీన ఆశ్రయించారు. ఇంతకాలం అయినా ఇప్పటివరకు పోలీసుల కదలిక లేకపోవడం గమనార్హం. ఎలాంటి రాజకీయాలు, రాజకీయ నాయకులు, పైరవీలు అంటే ఏమాత్రం తెలియని అమాయక కుటుంబ సభ్యులకు న్యాయం చేయడానికి 5 నెలల సమయం పట్టినా సరిపోదం లేని పరిస్థితి చోటు చసుకుంది. ఇప్పటివరకు ఆ భూమిపై యాజమానిగా చలామణి అవుతున్న అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఫలితాలను అనుభవిస్తున్నారు. బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ పూర్తి చేసి, రైతులు మోసం చేసి భూమిని మార్పిడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఇప్పటివరకు ఎందుకు తీసుకోలేదు అన్న విషయమై మండల కేంద్రంలో చర్చ జరుగుతుంది.

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన రైతు మల్లయ్య కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇట్టి విషయమై స్థానిక ఎమ్మార్వో అధికారితో మాట్లాడి మోసపోయిన రైతు కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో సమస్య జరిగిన కొద్ది సమయం లోనే 1 ఎకరం 25 గుంటల స్థలంలో 25 గుంటల స్థలాన్ని అప్పటికప్పుడే రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత మరో ఎకరం భూమిపై ప్రాసెస్ చేస్తున్నట్లు తనకు తెలుసని కలెక్టర్ తెలిపారు. వీలైనంత త్వరలో రైతు కుటుంబానికి చెందిన తన భూమి న్యాయపరంగా తనకు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

**మామునూరు ఏసిపి తిరుపతి**

బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి న్యాయ అన్యాయాలను నిర్ధారించడం పోలీసుల ప్రథమ కర్తవ్యం అని మామునూరు ఏసిపి తిరుపతి అన్నారు. వడ్లకొండలో రైతు మల్లయ్య కుటుంబానికి జరిగిన సమస్య తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ చేపట్టి ఆ కుటుంబానికి కోల్పోయిన భూమిని తిరిగి ఇప్పించేలా కృషిచేయాలని పర్వతగిరి సీఐని ఆదేశించడం జరిగిందని తెలిపారు. తనది కాని భూమిని తన పేరుపై ఇతరుల భూమిని మార్పిడి చేసిన అధికారి, అందుకు సంబంధించిన మోసగాళ్లపై ఫిర్యాదు వస్తే, ఏసీబీ అధికారి ఆదేశించినప్పటికీ ఆలస్యం కావడానికి కారణాలు ఏంటన్న విషయం చర్చనీయాంశం అవుతుంది. ఈ సమస్య త్వరితగతిన పూర్తి చేసి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు కోరుతున్నారు.

---

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**నల్లగొండ/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలనే లక్ష్యంతోనే గ్రామ గ్రామాన పర్యటిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే అందుతాయని, ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని చెప్పారు. గ్రామగ్రామాన విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ నాయకులు, విద్యావంతులతో ఓ కమిటీ ఏర్పాటు చేసి స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధిపై సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. మహా శివరాత్రి నుంచి సొంత నిధులతో ఈశ్వర బంధం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు కలాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసి ఆరు గ్యారెంటీల అభివృద్ధి పోస్టర్ ఆవిష్కరించారు.



## సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని కుటుంబ సభ్యులు





**మేడారం/జనవరి 17,(జర్నలిస్ట్ వార్త):** ఆసియ ఖండంలోనే అతిపెద్ద వన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వాహకులు పండితులతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి, అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కష్టాల్లో ఉన్న బాధితురాలికి గ్రామస్తుల ఆర్థిక సహాయం



నల్లగొండ/జనవరి17,( జర్నలిస్ట్ వార్త): మిర్యాలగూడ తక్కెలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని మైనవారిగూడెం కు 50 సంవత్సరాల క్రితం గట్టేబోయిన శ్రీనివాస్ కుటుంబం ఆంధ్రా నుంచి వలస వచ్చి స్థిరపడ్డారు. గ్రామస్తులందరితో కలిసిమెలిసి ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆకస్మాత్తుగా కాలం వారికి శాపంగా మారిందని చెప్పాలి. ప్రస్తుతం ఆ కుటుంబ పరిస్థితి అదో రకంగా తయారయింది. కుటుంబ పెద్దను కోల్పోయి, తన ఇద్దరి కుమారులు క్యాన్సర్ బారినపడి మృతి చెందారు. ఆ కుటుంబంలో బాధితురాలు పరిస్థితి తెలుసుకున్న మైనవారిగూడెం గ్రామస్తులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యవసాయదారులంత కలిసి తమ వంతు సహాయం చేయాలని మైనవారికి గూడెం పెద్దలు నిర్ణయించారు. గట్టె బోయిన శ్రీనివాస్ తల్లి లక్ష్మీదేవమ్మ అత్యంత పేదరికం అనుభవిస్తూ కేవలం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పై జీవనం సాగిస్తుండడంతో మైనవారిగూడెంలో 35700 రూపాయలు మల్లేపల్లి లక్ష్మణ్ అడ్వకేట్ ఆధ్వర్యంలో సేకరించారు. అందులో 15.700 రూపాయలు లక్ష్మీదేవమ్మకు అందజేసి, మిగతా 20 వేల రూపాయలు శ్రీనివాస్ కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సహాయం చేసిన వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనం జానకి రాములు, మల్లేపల్లి భాస్కర్, మేడిశెట్టి శ్రీనివాస్, మున్నా, సైదులు, మట్టపల్లి సైదులు, మల్లేపల్లి శోభన్ బాబు, మార్త సతీష్, మల్లేపల్లి లక్ష్మణ్ (అడ్వకేట్) తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమావేశం

**- కొడకండ్ల మండల ఎంపీడీఓ శేషాద్రిసూరి**



జనగామ/జనవరి17,(జర్నలిస్ట్ వార్త): కొడకండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శేషాద్రి సూరి అధ్యక్షతన శుక్రవారం అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారవత్ సురేష్ నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మ భరోసా, అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజలకు సంక్షేమ పథకాలు చేరే విధంగా చూడాలన్నారు. గ్రామాలలో ప్రజలకు పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో కోల చంద్రమోహన్, కొడకండ్ల స్పెషల్ అధికారి రవీందర్, ముఖ్య నాయకులు నెమరుగోమ్ముల వెంగళరావు,ఏఎంసి డైరెక్టర్ బత్తుల వెంకన్న, దేవస్థానం డైరెక్టర్ ఐత రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు

**కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం**
**విపక్షాల దుష్ప్రచారం నమ్మకండి**
**మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ**



**కరీంనగర్,జనవరి17,(జర్నలిస్ట్ వార్త):**( పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్ధమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా. అర్హత ఉన్న వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం ఇస్తుంది. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయి. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారి, ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. 'పాత రేషన్ కార్డులు తొలగించడం లేదు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మవద్దు. కుల సర్వే ఆధారంగా అప్లికేషన్ల సమాచారంతో కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి. ఇందుర్తిలో 71 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తున్నాయి. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం.

## చలో మహబూబాబాద్ సభను విజయవంతం చేయాలి



**రాయపర్తి/జనవరి17,(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 19న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలని మండల ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాందాటి సుదర్శన్ రెడ్డి కోరారు..శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలో మహబూబాబాద్ సభకు ఉద్యమకారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సభకు హాజరయ్యే ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు హపావత్ పంతులు నాయక్, ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్, సహాయ కార్యదర్శి తేజావత్ సంతోష్ నాయక్, మండల కమిటీ సభ్యులు వలబోజు హరిప్రసాద్, మునవత్ సేవిలాల్, మునావత్ లక్ష్మణ్, పోగులకొండ రాజమల్లు, దురిశెట్టి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.